# కొండ లక్ష్మణ్ బాపూజీని స్మరించుకోవాలి

- అంతా కలిసి ఐక్యంగా నడవాలి
- అఖిలభారత పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజగోపాల్,వడ్నాల నరేందర్

**వేద న్యూస్, శాయంపేట :**



శాయంపేట మండల కేంద్రంలోని చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో అఖిలభారత పద్మశాలి సంఘ సమావేశం జరిగినది. శాయంపేట గ్రామ అధ్యక్షుడు బాసని ప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అఖిలభారత పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజగోపాల్, వడ్నాల నరేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత 50 సంవత్సరాలు నిండిన వారందరికీ ఆసరా పింఛన్ ఇయ్యాలని అర్హులైన ప్రతి ఒక్కరికి అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అఖిలభారత పద్మశాలి సంఘాన్ని 1921లో స్థాపించినాడని అప్పటినుండి శాఖ అనేక ఉప శాఖలుగా ఏర్పడి సహకార సంఘాలతో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిన త్యాగధనుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారు కొనియాడారు. జియో ట్యాగ్ తో సంబంధం లేకుండా మగ్గం నేసే ప్రతి కార్మికునికి వైద్య సదుపాయాలు అర్హులైన పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని బీమా సదుపాయాన్ని అందరికీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అఖిలభారత పద్మశాలి సంఘం హనంకొండ జిల్లా అధ్యక్షులు బోచ్చు ఆనందం మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో అందరి సభ్యత్వాలు సభ్యత్వ రుసుము పది రూపాయలు తీసుకొని సభ్యత్వాలు ఇప్పించానని వారు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ కొరకు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మంత్రి పదవిని వదులుకున్నాడని అంతటి త్యాగధనుడి మనం నిత్యం స్మరించుకుంటూ ఆయన బాటలో మనం అంతా కలిసిమెలిసి ఐక్యంగా నడవాలనివారు కోరారు. శాయంపేట గ్రామ నివాసి దిడ్డి రమేష్ హనమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందున వారు సన్మానం చేసినారు. దిడ్డి రమేష్ మాట్లాడుతూ పదవులు ముఖ్యం కాదని గతంలో నేను అనేక పదవులు అనుభవించానని చేనేత సంఘ అధ్యక్షులుగా పనిచేసిన, వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్, జిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్‌గా పని చేసినానని తనకి బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర జిల్లా నాయకత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపినారు. తన శక్తి మేరకు పద్మశాలీల కుల బంధువులకు అందుబాటులో ఉంటానని వారు హామీ ఇచ్చారు. అనంతరం అఖిల భారత పద్మశాలి మండల కన్వీనర్‌గా వంగర సాంబయ్యను,కో కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ను,బాసాని సాయి తేజను వారు నియమించారు. ఈ కార్యక్రమంలో వెంగల వేణుగోపాల్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించి బడుగు బలహీన వర్గాల నుండి ఉద్యమించిన తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని అమరవీరుల స్థూపం ఎదురుగా కుమ్మరి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు మలికంటి వెంకటయ్య అధ్యక్షతన మొల్ల మాంబ జయంతి నిర్వహించారు. వారి చిత్రపటానికి ఘనంగా పూలమాలతో నివాళులర్పించడం తోపాటు బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మరియు బహుజన సంఘం నాయకులకు మిఠాయిలు,శాలువాలలతో ఘనంగా చిరుసత్కారం,సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొల్లమాంబ జయంతి సందర్భంగా ఆమె ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సంస్కృతంలో ఉన్న25వేల శ్లోకాలతో ఏడు ఖండాలతో ఉన్న రామాయణాన్ని మొల్లమాంబ 871 శ్లోకాలలో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా సరళంగా తెలుగు భాష లోకి కేవలం ఐదు రోజుల్లోనే తెలుగులోకి అనువదించి అందరికీ అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించిన తొలి తెలుగు కవయిత్రి శ్రీ ఆతుకూరి మల్లమాంబ అని అన్నారు చిన్నతనం నుంచే దైవభక్తి ఉండడం వల్ల రామాయణం రాయాలనే ఆలోచన బీజం బాల్యం నుంచే పడిందన్నారు. నేటి సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో మహిళల నుండి విద్యావంతుల నుండి ఇలా చరిత్ర సృష్టించగల పుస్తకాలు రాయాలని సాహిత్యపరంగా మహిళామూర్తులు ఎదగాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీసంక్షేమసంఘం జిల్లాఉపాధ్యక్షులు ఎర్రవెల్లి దుర్గయ్య, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వజ్రగిరి అంజయ్య, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటిశేఖర్,కుమ్మరిసంఘం మిర్యాలగూడ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి మల్లికంటిసైదులు పాల్గొన్నారు.



# అధ్వానంగా ముత్తారం-మంథని రహదారి

**వేద న్యూస్, పెద్దపెల్లి జిల్లా :**

పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం పరిధి నుండి మంథని వరుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారయింది. ఈ రూట్లో వెళ్లే ప్రయాణికులంతా నిత్యం నరకం అనుభవించాల్సిన దుస్థితి నెలకొంది. ముత్తారం మండలం రహదారి మంథని నియోజకవర్గానికి ప్రయాణం మార్గంలో కేశపట్నం.. గాజులపల్లి తదితర గ్రామాల నుండి ప్రయాణం చేయవలసిన పరిస్థితుల్లో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటివరకు అధికారులు, ప్రజాప్రతినిధులు నూతన రోడ్డుకు శ్రీకారం చుట్టలేకపోయారు. ఇకపోతే రాత్రి సమయంలో అటువైపుగా ప్రయాణం చేయాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా మూలమలుపులలో ఎలాంటి ప్రమాద హెచ్చరికలు గాని మలుపు హెచ్చరికలు గాని లేకపోవడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రోడ్లు వేయాలని వాహనదారులు,ప్రజలు వేడుకుంటున్నారు.



# స్టేషన్‌కు చేరిన 'పది' ప్రశ్నాపత్రాలు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**


ఈనెల 21వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న పదవ తరగతి ప్రశ్నాపత్రాలు గురువారం మిర్యాలగూడ పట్టణంలోని టౌన్ టు పోలీస్ స్టేషన్ నందు మండల విద్యాధికారి(ఎంఈఓ) బాలునాయక్ మరియు పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, కందిమల్ల వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో సిఎస్డివోల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు సీలువేయనైనది. మిర్యాలగూడ పట్టణంలో పరీక్షలు జరిగే పాఠశాలలు మరియు అందులో పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్య ఈ విధంగా ఉంది.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల(కోడ్ 29082) లలో 200 మంది, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల (కోడ్29083)లో 200 మంది, సెయింట్ మేరీస్ హైస్కూల్ ( కోడ్ 29084)లో 240మంది, భారత్ స్కూల్(కోడ్29085)లో 150 మంది,చైతన్య స్కూల్(కోడ్29086)లో 200మంది,బకలవాడి హై స్కూల్ కోడ్29087)లో 200 మంది,ఎస్ పి ఆర్ స్కూల్ (కోడ్29088)లో 250మంది,కాకతీయ కాన్సెప్ట్ స్కూల్(కోడ్29089)లో 240మంది,కృష్ణవేణి హైస్కూల్(కోడ్29090)లో 240 మంది,అభ్యాస్ స్కూల్ (కోడ్29091) లో280మంది, శ్రీ చైతన్య స్కూల్(కోడ్29092)లో 280మంది, శివాని హై స్కూల్(కోడ్29093)లో 240 మంది విద్యార్థులను కేటాయించారు. మొత్తంగా 2750 మంది విద్యార్థులకు సరిపడా విధంగా సెంటర్స్‌ను కేటాయించడం చేయడం జరిగింది.

# నేడు శ్రీరామలింగేశ్వర జాతరకు మంత్రులు రాక

- జాతర క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేత
- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ పిలుపు

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



కాకతీయ కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర జాతరకు మంత్రులు రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పౌరసరఫరాల ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి జాతర సంస్కృతి కార్యక్రమంలో పాల్గొననున్నట్లు శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతర క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేయనున్నారు. కాగా కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.




# ప్రశాంత వాతావరణంలో హోలీ జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు . నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్పి విజ్ఞప్తి చేశారు.



## ప్రభుత్వ హాస్పిటల్‌లో వరల్డ్ కిడ్నీ డే సెలబ్రేషన్స్

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

వరల్డ్ కిడ్నీ డే సందర్భంగా గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో కేక్ కట్ చేసి సెలబ్రేషన్ జరుపుకున్న హాస్పిటల్ సిబ్బంది. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరద్,డాక్టర్ జగన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అవయవ దానం పట్ల మరియు ఆరోగ్య,ఆహార నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డయాలసిన్ ఇంచార్జి రాంబాబు, వండు, శోభన్, పవన్, శివ, సైదమ్మ,మమతా తతిదర హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా కవిత జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, జగిత్యాల :**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలంలోని జగ్గాసాగర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్,పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు జగన్ మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పట్ల అనునిత్యం పోరాడుతూ నిజామాబాద్ పార్లమెంటు అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమాజ సేవలతో జనహృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రాధానోపధ్యాయులు కోట ప్రభాకర్,అధ్యాపక బృందం, బీఆర్ఎస్ నాయకులు డాకురి వెంకటేష్, పిడుగు శ్రీనివాస్, గొల్లపల్లి రాజెంధర్, డబ్బ గంగారెడ్డి, తేలు రాజేష్ పాల్గొన్నారు.



## సహజ రంగులతో పవిత్ర హోళి జరుపుదాం

**వేద న్యూస్, మరిపెడ :**

పవిత్రమైన హోళి పర్వదినాన్ని సహజరంగులతో, పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరిపెడ ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నందిగామ జనార్ధనా చారి పిలుపునిచ్చారు. గురువారం రోజున పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరు ముందస్తు హోళి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జనార్ధనా చారి మాట్లాడుతు సురక్షితమైన, సహజమైన మరియు పర్యావరణ అనుకూల రంగులను ఉపయోగించడం వలన మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని అన్నారు. ప్రకృతి లోని ఔషధ గుణాలున్న పువ్వులు, ఆకులు,సహజ రంగులతో హోళి ఆడడం ఆరోగ్యకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీశైలం, నెహ్రూ, ప్రకాష్ ,శౌరి,రమేష్ రెడ్డి, లెనిన్, సారయ్య, సురేష్, జహెదా, బాబురావు, అనిత రాజకుమారి, సుధ, మంజుశ్రీ లు పాల్గొన్నారు.



## కవయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

ప్రముఖ రచయిత్రి కుమ్మరి మొల్లమాంబ 560 వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కుమ్మర మెల్లమాంభ విగ్రహన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆవిష్కరించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్ట మొదటి మహిళా రచయిత్రి మొల్లమాంబ అని ఆమె రచించిన మొల్ల రామాయణం ఆరోజుల్లో ఎంతో ప్రసిద్ధి చెంది ఆమె మంచి కీర్తి గడించిందన్నారు. వారి జీవన విధానం ఎంతో మందికి ఆదర్శం అని,వారి కీర్తిని రానున్న తరాలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు,బహుజన నాయకులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073